వెంకటాచలం: నగదు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు



కోవూరు: సివిల్ కోర్టు ఆవరణలో..



కొడవలూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



ఇందుకూరుపేట: జీవీకే చిన్మయలో..



మువ్వన్నెల జెండా రెపరెపలు

సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల్లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

వెంకటాచలం: కాకుటూరు వద్దనున్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో వీసీ అల్లం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

⇒ పాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నారై డాక్టర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024–25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున అందజేశారు. సర్వేపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 575 మార్కులతో రాపూరు తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థిని కుటుంబ సభ్యులకు ధూర్జటి రాధాకృష్ణమూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 5,116, మరో విద్యార్థిని షేక్ యాస్మిన్‌కు రూ.5,116 బహుమతి అందజేశారు. వెంకటాచలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి పెద్దపీట

ముత్తుకూరు(పొదలకూరు): విద్య, వైద్యానికి అదానీ కృష్ణపట్నం పోర్టు పెద్దపీట వేస్తున్నట్టు సీఈఓ జగదీష్ పటేల్ తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోర్టులో జాతీయ జెండాను సీఈఓ ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అదానీ ఫౌండేషన్ ద్వారా సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. జిల్లాలో ఆర్‌ఓ ప్లాంట్ల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ముత్తుకూరులో రూ.20 కోట్లతో అత్యాధునిక జూనియర్ కాలేజీ నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. అనంతరం సీఈఓ భద్రతా సిబ్బందికి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చాందిని పటేల్ తదితరులు పాల్గొన్నారు.

⇒ **మనుబోలు:** స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీటీ ప్రదీప్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయం, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, పీహెచ్‌సీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో ఏఎస్సైలు విశ్వనాథం, తిరుపాలు, బాబు, వీఆర్వో నాగార్జునరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఇందుకూరుపేట: గాంధీ ఆశ్రమంలో..

⇒ **తోటపల్లిగూడూరు:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత జెండా ఎగురవేసి మాట్లాడారు. తహసీల్దార్ శివయ్య, తోటపల్లిగూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వీరేంద్రబాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో ఎంపీడీఓ వెంకటేశ్వరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాయపు శీనయ్య తదితరులు పాల్గొన్నారు. సౌత్‌ఆములూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మండల ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నెల్లూరు కార్మిక శాఖ సహాయ కమిషనర్ షేక్ గౌష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యాసామగ్రి అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ చెరుకూరు సరళ కుమారి, చావా రమేష్‌నాయుడు, గుడ్లూరు శ్రీధర్ నాయుడు, హెచ్‌ఎం వరప్రసాద్, ఉపాధ్యాయులు షేక్ అహ్మద్‌బాషా, పాఠశాల చైర్మన్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

⇒ **పొదలకూరు:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.సుబ్బరాయుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ నరసింహారావు, ఎంపీటీసీలు రామిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.శివకృష్ణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎస్‌కే హనీఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ యు.ప్రసాద్, మహ్మదాపురం పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు, పొదలకూరు 1వ సచివాలయంలో సర్పంచ్ చిట్టెమ్మ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ ప్రతాప్ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేడుకలు జరిగాయి. కాగా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం తెరుచుకోలేదు. జాతీయ జెండాను అధికారులు ఎగురవేయలేదు.

⇒ **ముత్తుకూరు(పొదలకూరు):** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గండవరపు సుగుణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.

కొడవలూరు: ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రమని ఎంపీపీ జ్యోతి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆమె ఎగురవేశారు. ఎంపీడీఓ వెంకటసుబ్బారావు, కార్యాలయ సూపరింటెండెంట్ రామ్‌ప్రసాద్, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

⇒ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ స్ఫూర్తి ఎగురవేశారు. డీటీ సారంగపాణి, ఆర్‌ఐ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

⇒ స్థానిక పోలీస్‌స్టేషన్లో కార్యక్రమాన్ని ఎస్సై కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

⇒ నార్తురాజుపాళెంలోని వెంకటేశ్వర విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ప్రిన్సిపల్ శ్రీనివాసకుమార్ ఎగురవేశారు. వ్యాసరచన, పత్రిక ప్రచురణ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. త్రివర్ణ పతాకాలతో నార్తురాజుపాళెం కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గుణశేఖర్, ఎన్నెస్సెస్ పీఓ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, ఏఓ గిరీష్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఈఓ జగదీష్ పటేల్

కోవూరు: స్థానిక సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి చైతన్య హాజరయ్యారు. స్పెషల్ మెజిస్ట్రేట్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ గోపీకృష్ణ.. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

⇒ పల్లిపాడులోని గాంధీ ఆశ్రమంలో గల గాంధీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహానికి పూలమాలలేసి ఆశ్రమ కో కన్వీనర్ రవీంద్రరెడ్డి నివాళులర్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. తొలుత సాయిరామ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు 150 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీగా ఆశ్రమానికి చేరుకున్నారు. కరస్పాండెంట్ జగదీశ్వరబాబు, డైరెక్టర్ మారుబోయిన రాధారాణిని సత్కరించారు.

⇒ జీవీకే చిన్మయ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ బద్దెపూడి హరిత, ప్రిన్సిపల్ బసివిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీపీగూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో..



వెంకటాచలం: వీఎస్‌యూలో వేడుకలు



మనుబోలు: జెండాను ఎగురవేస్తున్న డీటీ



మనుబోలు పోలీస్ స్టేషన్‌లో..



కొడవలూరు: వెంకటేశ్వర విద్యాసంస్థల్లో..



టీపీగూడూరు: విద్యాసామగ్రి అందజేస్తున్న నాయకులు



పొదలకూరు: జాతీయ జెండాను ఎగురవేసిన తహసీల్దార్



పొదలకూరు: వ్యవసాయ శాఖ కార్యాలయంలో..



ముత్తుకూరు: ప్రసంగిస్తున్న ఎంపీపీ

క్లుప్తంగా

తహసీల్దార్‌కు అవార్డు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డును బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు అందుకున్నారు. ఈ క్రమంలో ఆయన్ను పలువురు అభినందించారు.



⇒ **నెల్లూరు(అర్బన్):** తోటపల్లిగూడూరు తహసీల్దార్ కార్యాలయం ఏఎస్‌ఓ పీవీఎస్‌టీ రామ్‌ప్రసాద్ ప్రశంసా పత్రం స్వీకరించారు.

పేద విద్యార్థులకు చేయూత



కోవూరు: పదో తరగతిలో విశేష ప్రతిభ కనబర్చిన నలుగురు పేద విద్యార్థులకు రూ.పది వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి శుక్రవారం అందజేశారు. తొలుత జాతీయ జెండాను ఎగురవేశారు.

వీఎస్‌యూకు గుర్తింపు



ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో వీసీ

వెంకటాచలం: నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి గుర్తింపు లభించింది. విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆచార్య సుజా ఎస్.నాయర్, డాక్టర్ వి.శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సుశీల, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరిని వీసీ అల్లం శ్రీనివాసరావు అభినందించారు.

నల్ల మచ్చ నివారణకు చర్యలు చేపట్టండి



మాట్లాడుతున్న అనిత

కొడవలూరు: వరి పాలు పోసుకొనే దశలో గింజపై నల్ల మచ్చ నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని కోవూరు ఏడీఏ అనిత సూచించారు. వరిలో యాజమాన్య పద్ధతులపై మండలంలోని గండవరంలో ఆత్మ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. అన్నదాత సుఖీభవకు అర్హులై నగదు జమ కాని రైతులు ఈ నెల 20లోపు వీఏఏను సంప్రదించాలని సూచించారు. సీసీఆర్ కార్డులను కౌలు రైతులు విధిగా పొందాలని కోరారు. ఏఓ విజయలక్ష్మి, సర్పంచ్ రాజకుమారి, ఏఈఓ వెంకట్రావు, వీఏఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మేరిగకు పరామర్శ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు మృతి చెందారు. ఈ క్రమంలో రాపూరులో ఆయన పార్థివదేహానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత నివాళులర్పించారు.

ఉచిత బస్సు సర్వీసుల ప్రారంభం

పొదలకూరు: స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పట్టణంలోని పంచాయతీ బస్టాండ్‌లో పచ్చజెండాను ఊపి ప్రారంభించారు. మూడు బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిళలతో కలిసి పట్టణంలోని రామనగర్‌గేటు సెంటర్ వరకు ప్రయాణించారు.

కాకాణి పూజితకు అభినందనలు

పొదలకూరు: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితను శుక్రవారం మండలంలోని తాటిపర్తి పంచాయతీ నాయకులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పామూరు లచ్చారెడ్డి, సీహెచ్ శ్రీహరి, ఎస్.శ్రీనివాసులురెడ్డి, సంతోష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఎ.గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజితను అభినందిస్తున్న నాయకులు

విశేషాలంకారంలో చాముండేశ్వరిదేవి

ఇందుకూరుపేట: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండలంలోని గంగపట్నంలో కొలువైన చాముండేశ్వరిదేవి అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. వివిధ రంగులు, డిజైన్లు గల చీరలను అమ్మవారి మూలవిరాట్టుతో పాటు ఆలయంలో అలంకరించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు అనిల్, రామకృష్ణ, కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా ప్రవాస భారతీయులు నక్కా శ్రీనివాసులు, హేమలత వ్యవహరించారు. అన్నప్రసాదాన్ని మధ్యాహ్నం అందజేశారు. ఉభయకర్తలుగా స్థానికులు సుధాకర్‌రెడ్డి, సుధారాణి దంపతులు వ్యవహరించారు. ఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యతోనే అభివృద్ధి సాధ్యం

కోవూరు: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆరుగురు విద్యార్థులకు రూ.30 వేల ఉపకార వేతనాన్ని కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా ప్రకటించారు. విద్యార్థుల ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసి పాస్‌పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, విద్యా కమిటీ చైర్‌పర్సన్ హసీనా, ఉపాధ్యాయురాలు గీతామాధురి పాల్గొన్నారు.



వైభవంగా అంకురార్పణ

మనుబోలు: మండలంలోని పిడూరు గ్రామం దళితవాడలో మాతమ్మ నూతన విగ్రహ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అంకురార్పణ కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి, సుప్రియ దంపతులు పర్యవేక్షించారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మనుబోలు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మనుబోలు బైపాస్‌రోడ్డులోని సంజీవయ్య కాలనీ వద్ద జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన పాతేపి రాజేష్ (34) పనినిమిత్తం గురువారం మనుబోలుకు వచ్చాడు. అర్ధరాత్రి సంజీవయ్య కాలనీ వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో నెల్లూరు నుంచి గూడూరు వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో అతడి తలకు గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం రాజేష్‌ను గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన

కొడవలూరు: శక్తి యాప్‌పై మండలంలోని నార్తురాజుపాళెంలో గల శశికాంత్‌రెడ్డి ఫార్మసీ కళాశాలలో పోలీస్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ శక్తి టీమ్ ఏఎస్సై సుబ్బరాజు మాట్లాడారు. ఇంటి నుంచే మహిళలు ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ హరిభాస్కర్, ప్రవీణ్‌కుమార్, ఏఎస్సైలు శామ్యూల్, రంగయ్య, మహిళా పోలీస్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



నగదు బహుమతి అందజేత

పొదలకూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన స్థానిక డీఎన్నార్ జెడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థి జీవీ శ్రీనివాస్‌కు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ చేతుల మీదుగా రూ.2 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ స్కూల్లో భౌతికశాస్త్ర టీచర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన ఏవీ సుధాకర్ అత్యధిక మార్కులు సాధించే విద్యార్థికి బహుమతి ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ ప్రకారం నగదును పంపడంతో సర్పంచ్ అందజేశారు. బదిలీపై వెళ్లిన హిందీ టీచర్ షేక్ దౌలత్ బేగం 6 నుంచి 9వ తరగతి వరకు ప్రతిభ చూపిన విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.



కాటేపల్లి రహదారి బాగుపడేదెప్పుడో..



గుంతలమయంగా కాటేపల్లి రహదారి

తోటపల్లిగూడూరు: మండలంలోని కాటేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాటేపల్లి శివాలయం, బీచ్‌కు నిత్యం వందల సంఖ్యలో భక్తులు, పర్యాటకులు రాకపోకలు సాగిస్తుంటారు. సౌలిపేట నుంచి సీఎస్‌పురం వరకు ఒకలా ఉన్న బీటీ రోడ్డు అక్కడ నుంచి గుంతలమయంగా మారిపోయింది. సీఎస్‌పురం నుంచి కాటేపల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారి పూర్తిగా దారుణంగా మారడంతో ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై ప్రయాణమంటేనే హడలిపోతున్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

